# సూడో

ఒక రాజకీయ నాయకుడు అమెరికాకి వ్యతిరేకంగా ప్రసంగం చేస్తున్నాడు. "సోదర సోదరీమణులారా! అమెరికాని మించిన టెర్రరిస్టు దేశం ప్రపంచం మొత్తం మీద లేదు. తనే ఒక పెద్ద సూపర్ పోలీసు ననుకుంటోంది. చిన్నచిన్న దేశాల్ని భయపెట్టి తన అధీనంలోకి తెచ్చుకుంటోంది. తన చెప్పుచేతల్లో లేని ప్రజాస్వామ్య దేశాల్ని కూలగొట్టి నియంతలకి పట్టం కడుతోంది. ప్రపంచీకరణ పేరుతో మార్కెట్ ఎకానమీ పేరుతో తన గుత్తాధిపత్యాన్ని నిలుపుకుందామని ప్రయత్నిస్తోంది!" అని తన ప్రసంగం ముగించేసరికి మొబైల్ ఫోన్ మోగింది.

"హలో! ఎవరు?"

"నేన్నాన్నా! నీ లెనిన్‌ని. న్యూజెర్సీ నించి మాట్లాడుతున్నాను."

"నాన్న! నువ్వా! కులాసాగా ఉన్నావా?"

"ఆ కులాసానే! మీరెలా వున్నారు? అమ్మా, చెల్లాయి బావున్నారా?"

"ఆ బావున్నారు".

మీరేమైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారా? ఏమైనా డాలర్లు పంపమంటారా?"

"ఆ ఆ! ఓ వెయ్యి డాలర్లు పంపు. అమెరికాని విమర్శించే మీటింగులకి డబ్బు చాలడం లేదు."

"ఆ అలాగే! రేపే పంపిస్తున్నాను."

"తరువాత మరో ముఖ్య విషయం. ఇక్కడ మత మౌఢ్యం చాలా ఎక్కువగా వుంది. ఆ మౌఢ్యాన్ని ఖండిస్తూ కూడా ఉపన్యాసాలు దంచుతున్నాను. ఆ ఉపన్యాసాలు నిర్విఘ్నంగా కొనసాగాలని రాబోయే వినాయకచవితికి విఘ్నేశ్వర పూజ చేస్తున్నాను!"

మే 2005

**పత్రిక**